# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 343 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం | 31-1-2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




## కుంభమేళాలో మరోసారి
# అగ్ని ప్రమాదం

- కదిలిస్తే కన్నీటి కథలే..
- కుంభమేళా మిగిల్చిన చేదు అనుభవాలు
- అగ్ని ప్రమాదంలో టెంట్లు దగ్ధం
- తొక్కిసలాట ఘటనపై సుప్రీంకోర్టులో పిటిషన్

ప్రయాగ్‌రాజ్
తొక్కిసలాట ఘటన తర్వాత ఆచూకీ తెలియకుండా పోయిన తమ వారి కోసం చాలా మంది వెతుకుతూ కన్పించారు. క్షతగాత్రులు

-మిగతా 2 లో



# నేటి నుంచి పార్లమెంట్

## ఆమోదం కోసం 16 బిల్లులు జాబితా

- నిరుద్యోగం, ధరల పెరుగుదల, కుంభమేళా తొక్కిసలాట పై ప్రతిపక్షాలు పట్టు
- అన్ని పార్టీలూ సహకరించాలి : కిరణ్ రిజిజు
- సభలు సజావుగా జరిగేందుకు సిద్ధం : ప్రతిపక్షాలు
- సభలను ప్రారంభించనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- రేపు కేంద్ర బడ్జెట్







న్యూఢిల్లీ
ప్రజా సమస్యలపై చర్చించాలని ప్రతిపక్షాలు పట్టు బట్టాయి. దేశంలో నిరుద్యోగం, ధరలు పెరుగుదలతోపాటు కుంభమేళా తొక్కిసలాటపై చర్చకు డిమాండ్ చేశాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు ముందు గురువారం పార్లమెంట్ అనెక్స్ భవనంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, కిరణ్ రిజిజు, జె.పి నడ్డా, అర్జున్

-మిగతా 2 లో




## విద్యుత్ సామర్థ్యం పెంపులో మరో ముందడుగు

- హిమాచల్‌ప్రదేశ్ హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్టులపై ఆసక్తి
- ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్‌తో డిప్యూటీ సీఎం భట్టి భేటీ

హైదరాబాద్
తెలంగాణ విద్యుత్ సామర్థ్యాన్ని పెంపొందించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సూచనలతో

-మిగతా 2 లో



## రాహుల్ గాంధీపై పరువు నష్టం కేసు

### 11కు విచారణ వాయిదా

సుల్తాన్‌పూర్
కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీపై పరువు నష్టం కేసు విచారణ ఫిబ్రవరి 11కు వాయిదా పడింది. షెడ్యూల్ ప్రకారం ఎంపీ,

-మిగతా 2 లో



## శాంతి, అహింసల ఆచరణే అసలైన నివాళి

- మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గవర్నర్, సీఎం నివాళులు

హైదరాబాద్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
గాంధీజీ సూచించిన శాంతి, అహింసల ఆచరణే ఆయనకిచ్చే అసలైన నివాళి అని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం హైదరాబాద్ లంగర్ హౌస్‌లోని బాపూఘాట్‌లో వారు గాంధీజీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. మహాత్మాగాంధీ

-మిగతా 2 లో

# జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ రసాభాస

- రెండు గంటల్లో ఐదుసార్లు వాయిదా
- మేయర్ పోడియాన్ని చుట్టుముట్టిన బీఆర్ఎస్ సభ్యులు
- వారిని బయటకు తీసుకెళ్లిన మార్షల్స్
- చర్చ లేకుండానే రూ.8,440 కోట్ల బల్దియా వార్షిక బడ్జెట్ ఆమోదం
- మాజీ ప్రధాని డా.మన్మోహన్‌సింగ్ మృతికి సభ్యుల సంతాపం
- మహాత్మాగాంధీకి నివాళులు



హైదరాబాద్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన గురువారం జరిగిన కార్పొరేషన్ 10వ సాధారణ సమావేశం రసాభాసగా కొనసాగింది. రెండు గంటల్లో ఐదుసార్లు వాయిదా పడింది. ఉదయం 10:30 గంటలకు మొదలైన సభలో మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతికి కౌన్సిల్ సభ్యులు సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.

-మిగతా 2 లో





## గగనతలంలో ఘోరం

- అమెరికాలో విమానాన్ని ఢీకొన్న సైనిక హెలికాప్టర్
- నదిలో పడిన శకలాలు
- 28 మృతదేహాల వెలికితీత
- మిగిలిన వారి కోసం కొనసాగుతున్న సహాయ చర్యలు
- రెండింటిలోనూ మొత్తం 67మంది

వాషింగ్టన్: (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
అమెరికా రాజధాని వాషింగ్టన్ గగనతలంలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం జరిగినపుడు హెలికాప్టర్‌లో ముగ్గురు వున్నారు. విమానంలో 60మంది ప్రయాణికులు కాగా, నలుగురు సిబ్బంది వున్నారు.

-మిగతా 2 లో



## శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు కాల్

- ఫోన్ చేసిన వ్యక్తి మతిస్థిమితం లేని వానిగా గుర్తింపు

హైదరాబాద్
హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని పేల్చి వేస్తామని గురువారం బెదిరింపు కాల్ రావడంతో అధికారులు అప్రమత్త మయ్యారు. ఫోన్ చేసి

-మిగతా 2 లో

# కుంభమేళాలో మరోసారి అగ్ని ప్రమాదం

(మొదటి తరువాయి)

చికిత్స పొందుతున్న ఆస్పత్రుల వద్ద పడిగాపులు కాస్తున్నారు. వారిని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. తొక్కిసలాటలో ఎంత మంది చనిపోయిందీ రాత్రి వరకూ ప్రకటించనే లేదు. సమాచారం అడిగితే అధికారుల నుండి మౌనమే సమాధానంగా వచ్చింది. వదంతులు నమ్మవద్దని, ప్రశాంతంగా ఉండాలని మాత్రం చెప్పారు.

**నిద్రావస్థలో వ్యవస్థలు**

వాస్తవానికి కుంభమేళాపై ఉత్తరప్రదేశ్‌లోని యోగి ప్రభుత్వం విస్తృత ప్రచారం చేసింది. సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలియజేసేందుకు వ్యవస్థలను ఏర్పాటు చేసింది. ప్రతి దానికీ లెక్కలు చెప్పారు. ప్రత్యేక రైళ్లు ఎన్ని వచ్చాయి? వాటిలో ఎంత మంది ప్రయాణించారు? ఎంత మంది స్నానాలు చేశారు?%ౌ%ఇలా ప్రతి రెండు గంటలకూ ఓ బులెటిన్ విడుదలయ్యేది. కానీ తొక్కిసలాట తర్వాత మృతులు, గాయపడిన వారి సమాచారం అందించడానికి అనేక గంటల సమయం పట్టింది. మృతులు, క్షతగాత్రులు, జాడ తెలియకుండా పోయిన వారి వివరాల కోసం బంధువులు, స్నేహితులు ఇటూ అటూ పరుగులు తీస్తూ అల్లాడిపోయారు.

**కట్టలు తెంచుకున్న ఆగ్రహం**

'నా సోదరి రేణు ఆచూకీ తెలియడం లేదు' అని అజరు కుమార్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయాగరాజ్‌లోని మోతీలాల్ నెహ్రూ వైద్య కళాశాల ఆస్పత్రి మార్చురీ ఎదుట ఆయన ఆత్రుతగా ఎదురు చూస్తూ కన్పించారు. ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నానని, సమాచారం చెప్పాలని పోలీసులను వేడుకున్నానని, క్యూలో నిలబడి వేచి ఉండమని వారు సలహా ఇచ్చారని తెలిపారు. 'ఆస్పత్రికి ఎన్ని మృతదేహాలు వచ్చాయో వారికి తెలియదా? వారి వద్ద సమాచారమే లేదా?' అని తిరుపతికి చెందిన మనీష్ పాండే ఆగ్రహంతో ప్రశ్నించారు. ఆయన కూడా తన సోదరి కోసం వెదుకుతున్నారు. ఘటనా స్థలంలో చెప్పులు, బట్టలు, నీటి సీసాలు, వ్యక్తిగత సామగ్రి%ౌ%ఇలా అన్నీ చెల్లాచెదురుగా కన్పించాయి. పోలీసులు మానవ హారాన్ని ఏర్పాటు చేసి పరిస్థితిని చక్కదిద్దేందుకు కొంత వరకూ ప్రయత్నించారు. లౌడ్‌స్పీకర్లలో సూచనలు అందించారు. అయినా పెద్దగా ప్రయోజనం లేకపోయింది.

**ఏం జరిగింది?**

త్రివేణీ సంగమంలో అసలు ఏం జరిగిందనే విషయంపై భిన్న కథనాలు విన్పిస్తున్నాయి. గంగ, యమున, సరస్వతి నదులు కలిసే త్రివేణీ సంగమం వద్దకు జనం ఒక్కసారిగా భారీ సంఖ్యలో తరలి వచ్చారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఘాట్‌లో ప్రవేశించేందుకు ఏర్పాటు చేసిన నాలుగు గేట్లలో మూడింటిని మూసేశారని కొందరు చెప్పారు. దీంతో తెరిచి ఉంచిన ఒకే గేటు వద్దకు ప్రజలు పెద్ద ఎత్తున చేరుకున్నారు. స్నానాలు చేసే తొందరలో కొందరు బారికేడ్లను పడదోసి లోపలికి పరుగులు తీశారు. 'తోపులాట జరిగింది. కర్రలతో కట్టిన బారికేడ్ విరిగింది. చాలా మంది చనిపోయారు. అనేక మంది గాయపడ్డారు' అని 60 ఏండ్ల బేరీ దేవి చెప్పారు. ఆచూకీ తెలియకుండా పోయిన వారిలో ఆమె భర్త కూడా ఉన్నారు. తాను ముందుగా ఆస్పత్రికి వెళ్లానని, అక్కడి వారు తనను మార్చురీ వద్దకు పంపారని విలపిస్తూ అన్నారు.

తొక్కిసలాట జరిగిన ప్రదేశానికి సమీపంలోని పిల్లర్ నెంబర్ 147 వద్ద గందరగోళం నెలకొన్నదని మరి కొందరు తెలిపారు. తన తల్లి మృతదేహం కోసం మార్చురీ వద్ద వేచి ఉన్న జయప్రకాష్ సోనీ మాట్లాడుతూ భక్తుల సంఖ్య అకస్మాత్తుగా పెరిగిందని చెప్పారు. 'రాత్రి 1-1.30 గంటల సమయంలో జనం ఇక్కడికి పరుగులు పెడుతూ వచ్చారు.

# నేటి నుంచి పార్లమెంట్

(మొదటి తరువాయి)

రామ్ మేఘ్వాల్, ఎల్.మురుగన్, కాంగ్రెస్ నేతలు జైరామ్ రమేశ్, కె సురేష్, గౌరవ్ గొగోరు, ప్రమోద్ తివారీ, టీఎంసీ ఎంపీలు సుదీప్ బందోపాధ్యాయ, డెరెక్ ఓబ్రెయిన్, డీఎంకే ఎంపీ టిఆర్ బాలు, ఎస్పీ ఎంపీ రామ్‌గోపాల్ యాదవ్, సీపీఐ(ఎం) ఎంపీలు కె.రాధాకృష్ణన్, జాన్ బ్రిట్టాస్, జేఎంఎం ఎంపీ మహువా మాంఝీ, ఎన్సీపీ (శరద్ పవార్) ఎంపీ ఫౌజియా ఖాన్, ఆర్ఎస్పీ ఎంపీ ఎన్.కె ప్రేమ్‌చంద్రన్, టీడీపీ ఎంపీలు బీదా మస్తాన్‌రావు, దగ్గుమల్ల ప్రసాదరావు, వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి, జనసేన ఎంపీ బాలశౌరి సహా వివిధ రాజకీయ పార్టీల నేతలు హాజరయ్యారు. ప్రభుత్వం సహకరిస్తే పార్లమెంటు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ఇందుకు ప్రభుత్వం చొరవ చూపాలనీ, ఆర్థిక మందగమనం, ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి అనేక సమస్యలపై చర్చ జరగాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి.

వక్ఫ్ బిల్లును పరిగణనలోకి తీసుకున్న జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ) నిబంధనలు పాటించకుండా నివేదికను రూపొందించడాన్ని కూడా ప్రతిపక్షాలు ప్రశ్నిం చాయి. జేపీసీ చైర్మెన్ ఏకపక్షంగా వ్యవహరించారని ఎత్తి చూపాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చకు కేటాయించిన రోజుల సంఖ్యపై పార్లమెంటరీ బులెటిన్‌ను ప్రచురించడంపై ప్రతిపక్ష నేతలు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇది బిజినెస్ అడ్వైజరీ కమిటీ(బీఏసీ) ప్రత్యేక హక్కు అని అన్నారు. ప్రభుత్వం పార్లమెంటరీ కమిటీలను రాజకీయం చేసిందనీ, తన మెజారిటీని ఉపయోగించి తన ఎజెండాను ముందుకు తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తోందని ప్రతిపక్ష పార్టీలు విమర్శించాయి. ప్రభుత్వం పార్లమెంటరీ ప్యానెల్స్‌లో తన ఎజెండాను అమలు చేస్తోందనీ, బీఏసీ సమావేశాల్లో హౌస్ బిజినెస్‌ను ఖరారు చేసే పార్లమెంటరీ విధానాన్ని నిర్లక్ష్యం చేస్తోందని ప్రతిపక్ష పార్టీలు ఆరోపించాయి. బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం కుంభమేళాను రాజకీయం చేసిందనీ, సామా న్యుడి ప్రాణాలను బలిగొంటు న్నదని విమర్శించాయి. ఈ కార్య క్రమంలో వీఐపీ సంస్కృతితో సామాన్యులకు ఇబ్బందు లను సృష్టిస్తోందని అఖిలపక్ష సమావేశంలో ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళా నిర్వహణలో జరిగిన తొక్కిసలాటపై చర్చించాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేయనున్నాయి.

# జీహెచ్ఎంసీ కౌన్సిల్ రసాభాస

(మొదటి తరువాయి)

అంతకుముందు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 2025-26 ఆర్థిక సంవత్సరానికి జీహెచ్ఎంసీ బడ్జెట్ ప్రవేశపెట్టారు. అయితే, ఎలాంటి చర్చ లేకుండానే బల్దియా రూ.8,440కోట్ల వార్షిక బడ్జెట్‌ను ఆమోదించారు. చర్చ లేకుండా ఎలా ఆమోదిస్తారంటూ మేయర్ తీరుపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్‌పై కాకుండా కౌన్సిల్ సమావేశం నిర్వహించాలని బీఆర్ఎస్ కార్పొరేటర్లు మొదటి నుంచీ పట్టుబట్టారు. బడ్జెట్ ఆమోదం పూర్తయిన తర్వాత కౌన్సిల్ సమావేశం నిర్వహిద్దామని మేయర్ చెప్పడంతో సమావేశం రసాభాసగా మారింది. బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని, ఆరు గ్యారంటీల అమలుపై నిలదీశారు. కాంగ్రెస్ డౌన్‌డౌన్ అంటూ బీఆర్ఎస్ కార్పొరేటర్లు నినాదాలు చేస్తూ మేయర్ పోడియాన్ని చుట్టుముట్టారు. మరోవైపు బీజేపీ కార్పొరేటర్లు భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్ల మధ్య తోపులాట జరిగింది. బీఆర్ఎస్ కార్పొరేటర్ల వద్ద ఉన్న ఫ్లకార్డులను కాంగ్రెస్ సభ్యులు చించేశారు. మేయర్ మార్షల్స్‌ను పిలిపించి నలుగురు బీఆర్ఎస్ కార్పొరేటర్లను బయటకు పంపించారు. వారిని కౌన్సిల్‌లోకి అనుమతించాలని మిగతా బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు. ప్రశ్నోత్తరాలు నిర్వహించి ప్రజా సమస్యలపై చర్చించాలని డిమాండ్ చేశారు. దాంతో తిరిగి కౌన్సిల్‌లో గందరగోళ పరిస్థితి నెలకొంది. రెండు గంటల్లోనే ఐదుసార్లు కౌన్సిల్ వాయిదా పడింది. అడుగడుగునా మేయర్ ప్రసంగానికి బీఆర్ఎస్ కార్పొరేటర్లు అడ్డుపడటంతో వారిని జీహెచ్ఎంసీ సెక్షన్ 89/1 ప్రకారం మార్షల్స్‌తో బయటకు పంపించారు. సభ నుంచి బయటకు వచ్చిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు ప్రభుత్వానికి, మేయర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. దాంతో వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని మహంకాళీ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఆ తర్వాత కాంగ్రెస్, ఎంఐఎం, బీజేపీ సభ్యులతో కౌన్సిల్ సమావేశాన్ని సాయంత్రం వరకు కొనసాగించారు.

# గగనతలంలో ఘోరం

(మొదటి తరువాయి)

మరికొద్ది క్షణాల్లో రొనాల్డ్ రీగన్ జాతీయ విమానాశ్రయంలో విమానం ల్యాండ్ కానున్న సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఎంతమంది మరణించారనే విషయమై ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. అయితే ఇప్పటివరకు 28మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన వారి కోసం విమాన శిథిలాలు పడిన పొటొమాక్ నదిలో గాలింపు, సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. స్థానిక కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 9గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన వెంటనే అత్యంత రద్దీగా వుండే రీగన్ విమానాశ్రయంలో విమానాల రాకపోకలను రద్దు చేశారు.

**అంతా 30 సెకన్ల లోనే**

ప్రమాదం జరగడానికి కొద్ది నిముషాల ముందుగా నిడివి తక్కువ గల రన్‌వే పై ల్యాండ్ అవగలరా అని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లు విమాన పైలట్లను అడిగారు . అందుకు పైలట్లు అంగీకరించడంతో కంట్రోలర్లు విమానం ల్యాండింగ్‌కు అనుమతి ఇచ్చారు. కొత్త రన్‌వేపైకి రావడానికి విమానం సిద్ధమవుతుండగానే హఠాత్తుగా అదే మార్గంలోకి బ్లాక్ హాక్ హెలికాప్టర్ రావడాన్ని కంట్రోలర్లు చూశారు. ఎదురుగా వస్తున్న విమానం మీకు కనబడుతోందా అని వారు ప్రశ్నించారు. వెంటనే మరో రేడియో కాల్‌ను కూడా పంపారు. కానీ ఈలోగానే జరగాల్సిన అనర్థం జరిగిపోయింది. సెకన్లు కూడా గడవలేదు. రెండు విమానాలు ఆకాశంలో ఢీకొన్నాయి. ఆ సమయంలో విమానం రన్‌వేకు సరిగ్గా 2400 అడుగుల దూరంలో వుంది. అంటే పొటొమాక్ నది మధ్య భాగానికి పైన వుంది. కాగా బ్లాక్ హాక్ హెలికాప్టర్ శిక్షణా హెలికాప్టర్ అని అమెరికా ఆర్మీ ప్రకటించింది. ఆ సమయంలో అందులో ముగ్గురు సైనికులు వున్నారని తెలిపింది.

**అదే మార్గంలోకి హెలికాప్టర్ ఎందుకు వచ్చింది ?**

కాగా ఈ ప్రమాదం పట్ల అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అసలు హెలికాప్టర్ ఆ మార్గంలోకి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. విమానం సరైన దిశలోనే వుంది, కానీ కాస్త అటూ ఇటూగా కూడా కాకుండా సరిగ్గా విమానానికి, హెలికాప్టర్ ఎదురు వెళ్ళినట్లుగా కనిపిస్తోందని అన్నారు. పైగా ఆ సమయంలో ఆకాశమంతా కూడా క్లియర్‌గానే వుందన్నారు. హెలికాప్టర్ పైకి, కిందకు లేదా పక్కకు కూడా మళ్లకుండా సరిగ్గా సూటిగా వచ్చిందని అన్నారు. అయినా విమానం కనిపిస్తోందా అని ట్రాఫిక్ కంట్రోలర్లు ప్రశ్నించడానికి బదులుగా ఏం చేయాలో ఎందుకు చెప్పలేదని ఆయన ప్రశ్నించారు. ఇదంతా చూస్తుంటే ఇది నివారించదగిన ప్రమాదంగా భావించాల్సి వస్తోందని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. తానే స్వయంగా సహాయక చర్యలను పర్యవేక్షిస్తానని ట్రంప్ అధికారులకు చెప్పారు.

# విద్యుత్ సామర్థ్యం పెంపులో మరో ముందడుగు



(మొదటి తరువాయి)

అధికారుల ప్రయత్నాలు ఫలించాయి. హిమాచల్ ప్రభుత్వం బూట్ (బిల్డ్ ఆన్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్) విధానంలో 22 హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులపై ప్రతిపాదనలను ఆహ్వానించింది. ఆయా ప్రతిపాదనలపై అధ్యయనం చేసిన రాష్ట్ర విద్యుత్‌శాఖ అధికారుల బృందం 100 మెగావాట్లకు పైబడిన సామర్థ్యం గల ప్రాజెక్టులపై ఆసక్తిని వ్యక్తం చేసింది. ఈ క్రమంలో గురువారం ఢిల్లీలో హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సఖుతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశమయ్యారు. తెలంగాణ ప్రభుత్వం 400, 120 మెగావాట్ల ప్రాజెక్టులపై ఆసక్తిని వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా అధికారికంగా ఒక లేఖను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. ప్రాజెక్ట్ ముసాయిదాను పంపిస్తే ఒప్పందంపై తగిన పరిశీలన చేసిన త్వరితగతిన ఎంవోయూపై సంతకం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని భటి ఈ సందర్భంగా తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే హైడ్రోఎలక్ట్రిక్ విద్యుత్‌ను మన రాష్ట్రానికి సరఫరా చేస్తారు. ఫలితంగా ప్రస్తుత రాష్ట్ర అవసరాలు, భవిష్యత్‌లో విద్యుత్ డిమాండ్, సరఫరా సామర్థ్యం పెంచేందుకు మరింత ఉపయోగపడుతుందని సర్కార్ భావిస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం హిమాచల్ ప్రభుత్వం ప్రతిపాదించిన హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులను దక్కించుకునేందుకు తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఈ భేటీలో విద్యుత్ శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియాతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# శాంతి, అహింసల ఆచరణే అసలైన నివాళి

(మొదటి తరువాయి)

ఆశయాల సాధనలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,డీజీపీ జితేందర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్, బీసీ కమిషన్ చైర్మెన్ నిరంజన్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై పరువు నష్టం కేసు

(మొదటి తరువాయి)

ఎమ్మెల్యేల ప్రత్యేక కోర్టులో గురువారం ఈ కేసు విచారణ జరగాల్సి ఉంది. అయితే రాహుల్‌గాంధీ తరపు న్యాయవాది అస్వస్థతకు గురికావడంతో విచారణను ప్రత్యేక జడ్జి శుభం వర్మ వాయిదా వేశారు. 'రాహుల్ గాంధీ న్యాయవాది కాశీ ప్రసాద్ శుక్లా అస్వస్థతతో ఉన్నారని, కోర్టు విచారణకు హాజరు కాలేకపోతున్నారని మెడికల్ సర్టిఫికేట్ సమర్పించారు. దీనికి స్పందించిన న్యాయమూర్తి విచారణకు కొత్త తేదీని నిర్ణయించారు' అని బిజెపి నాయకుడు విజరు మిశ్రా తరపు న్యాయవాది సంతోష్ కుమార్ పాండే తెలిపారు. హనుమాన్‌గంజ్‌కు చెందిన బీజేపీ నాయకుడు విజరు మిశ్రా ఈ కేసు వేసిన సంగతి తెలిసిందే. 2018 కర్నాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలపై ఈ పరువు నష్టం కేసు వేశారు. 2023 డిసెంబర్‌లో రాహుల్ గాంధీపై అరెస్టు వారెంట్ జారీ చేశారు. అయితే గత ఏడాది ఫిబ్రవరిలో రాహుల్ లొంగిపోవడంతో కోర్టు అతనికి బెయిల్ మంజూరు చేసింది.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు కాల్



(మొదటి తరువాయి)

బెదిరించిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తి ఎయిర్‌పోర్టును పేల్చి వేస్తామని బెదిరింపు కాల్ చేశాడు. దాంతో పోలీసు అధికారులు ఎయిర్‌పోర్టులోని అన్ని ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడ ఎలాంటి పేలుడు పదార్థాలు లభ్యం కాకపోవడంతో ఫేక్ కాల్‌గా పోలీసులు నిర్ధారించారు. ఫేక్ కాల్ ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిజామాబాద్ జిల్లాకు చెందిన ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. అతను కొంతకాలంగా మతిస్థిమితం లేకుండా తిరుగుతున్నాడని గుర్తించారు. అనంతరం నిందితుడిని వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## తెలుగు పంచాంగం 31 /1/2025,శుక్రవారం

సమయ సమాచారం:
సూర్యోదయం: ఉదయం 6:48
సూర్యాస్తమయం: సాయంత్రం 6:09
తిథి:
శుక్ల పక్ష ద్వితీయ
ప్రారంభం: జనవరి 31 ఉదయం 10:05
ముగింపు: ఫిబ్రవరి 1 మధ్యాహ్నం 12:50
నక్షత్రం:
విశాఖ (ముగింపు)
ప్రారంభం: జనవరి 30 ఉదయం 10:05
ముగింపు: జనవరి 31 మధ్యాహ్నం 12:20
అనూరాధ
ప్రారంభం: జనవరి 31 మధ్యాహ్నం 12:20
ముగింపు: ఫిబ్రవరి 1 మధ్యాహ్నం 2:50
శుభ సమయాలు:
అమృతకాలం: సాయంత్రం 2:40 నుండి 4:20 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:00 నుండి 12:44 వరకు
అశుభ సమయాలు:
రాహుకాలం: ఉదయం 10:56 నుండి 12:19 వరకు
యమగండం: మధ్యాహ్నం 3:06 నుండి 4:28 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 9:15 నుండి 10:00 వరకు
సాయంత్రం 3:00 నుండి 3:45 వరకు
వర్జ్యం: రాత్రి 1:30 నుండి 3:05 వరకు
పండితుల సూచన:
శుక్రవారం మహాలక్ష్మీ పూజకు అతి ముఖ్యమైన రోజు. లక్ష్మీదేవిని పూజించడం ద్వారా సంపద, సిరిసంపద లభిస్తాయి.

# అయ్యవారిపల్లి గ్రామంలో మద్యపాన నిషేధంపై సంచలన నిర్ణయం

**ఫరూక్ నగర్, జనవరి 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఫరూక్ నగర్ మండలం అయ్యవారిపల్లి గ్రామపంచాయతీ గ్రామ ప్రజలందరూ కలిసి మద్యపాన నిషేధంపై సంచలన నిర్ణయం తీసుకున్నారు. సర్పంచ్ ఎన్నికలు రాకముందే గ్రామ పెద్దలు, యువకులు ఈ నిర్ణయం తీసుకోవడం విశేషం. ఈ నిర్ణయం సీనియర్ రాజకీయ నాయకుల ప్రశంసలు అందుకుంది. గ్రామస్థాయి అధికారుల ద్వారా లేదా గ్రామ సమాజంలో ప్రజల స్వైకపూర్వక నిర్ణయంతో తీసుకున్న ఈ తీర్మానం ద్వారా గ్రామంలో మద్యం అమ్మకం, వినియోగం, ఉత్పత్తిపై ఆంక్షలు విధించారు.




**గ్రామస్తులు ప్రతిపాదించిన తీర్మానాలు:** మద్యం అమ్మినవారికి 50 వేల రూపాయల జరిమానా మద్యం కొన్నవారికి 25 వేల రూపాయల జరిమానా మద్యం అమ్మగా చూసిన వారికి పారితోషకం 10 వేల రూపాయలు. ఎన్నికల్లో మద్యం అమ్మిన కార్యకర్తలు లేదా గ్రామస్తులకు మద్యం ఆశ చూపిన లీడర్ కి 5 లక్షల రూపాయల జరిమానా ఈ తీర్మానాన్ని ఎవరు వ్యతిరేకించినా ఒక లక్ష రూపాయల జరిమానా కట్టవలసి ఉంటుంది. పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లి ఎఫ్ఐఆర్ నమోదు చేసి కోర్టు కేసులు పెట్టి శిక్షలు విధించడానికి వెనకాడమని గ్రామ ప్రజలు, యువకులు తీర్మానించారు. ఇలాంటి తీర్మానాలు సాధారణంగా గ్రామాల్లో మద్యపాన వలన ఏర్పడే వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆరోగ్య సమస్యలు మరియు పబ్లిక్ ఆర్డర్ సమస్యలను నివారించడానికిగాను తీసుకోబడ్డాయి. అయ్యవారిపల్లి గ్రామంలో ప్రజలు, యువకులు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా మద్యపానాన్ని నిషేధించాలని తీర్మానాలు తీసుకుని, గ్రామంలో మద్యం అమ్మకం లేదా వినియోగంపై ఆంక్షలు విధించారు. ఇది గ్రామ సమాజంలో సంక్షేమాన్ని మెరుగుపరచడానికి, ఆరోగ్యకరమైన వాతావరణం ఉంచడానికి తీసుకునే చర్యగా భావించవచ్చు. గ్రామస్థాయిలో ఈ తీర్మానాలు ఎంతో ప్రభావం చూపగలవని గ్రామప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## మహిళా పారిశుద్ధ్య కార్మికులకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో చీరల పంపిణీ




**ఆమనగల్, జనవరి 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరోనా విపత్కర పరిస్థితుల్లో మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు అందించిన అమూల్యమైన సేవలకు గుర్తింపుగా, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ఆమనగల్ మున్సిపాలిటీ మహిళా పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించిన లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి మరియు ఆమనగల్ మున్సిపల్ కమిషనర్ వసంత, అనంతరం చీరలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సత్యం, అహింస మార్గాలతో ప్రపంచానికి మార్గదర్శకుడు అయిన మహాత్మా గాంధీని కొనియాడారు. తమ వృత్తిని పవిత్రంగా గౌరవంగా భావించే వ్యక్తి ఒక్క క్షణం కూడా సోమరిగా ఉండలేదని, ప్రతినిత్యం మున్సిపాలిటీ పరిధిలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికులు కీలక పాత్ర పోషించారని వ్యాఖ్యానించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో తమ వంతు కృషి అందజేశారని తెలిపారు. 35 మంది మహిళా పారిశుద్ధ్య కార్మికులకు చీరలు అందజేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి, జిల్లా చైర్మన్ మ. చంద్రశేఖర్, జూలూరి రమేష్, జిల్లా కోఆర్డినేటర్ కె. రామ్ రెడ్డి, ప్రోగ్రాం చైర్మన్ వీరబొమ్మ రామ్మోహన్, వైస్ చైర్మన్ ఎంగలి బాలకృష్ణ, లయన్స్ క్లబ్ సభ్యులు కర్నాటి కొండల్ రెడ్డి, మోహన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, క్లబ్ పిఆర్ఓ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ, జనవరి 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం దేవరకొండ మండలం కొండబిమానపల్లి గ్రామంలోని దొంతినేని సంపతమ్మ కళ్యాణ మండపంలో నాగవరం ప్రభాకర్ రావు గారి జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని రమావత్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ, ఉచిత వైద్య శిబిరాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, నాగవరం ప్రభాకర్ రావు సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడిన వ్యక్తి ప్రభాకర్ రావు అని, ఆయన కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు.

## ఏపీలోని ఆలయాల్లో ఫిర్యాదుల కోసం క్యూఆర్ కోడ్



**అమరావతి, జనవరి 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఏపీ రాష్ట్రంలోని ఆలయాల్లో తమకు ఎదురైన ఇబ్బందులపై ఫిర్యాదు చేయడంతోపాటు సలహాలు ఇచ్చేందుకు క్యూఆర్ కోడ్ను దేవదాయ శాఖ అందుబాటులోకి తేనుంది. తొలుత సింహాచలం, అన్నవరం, ద్వారకాతిరుమల, విజయవాడ దుర్గమ్మ, శ్రీశైలం, శ్రీకాళహస్తి, కాణిపాకం ఆలయాల్లో వీటిని ఏర్పాటుచేయనుంది. ఈ మేరకు ఈవోలకు ఆదేశాలు జారీ చేసింది. దర్శన అనుభవం, ఇతర మౌలిక సదుపాయాలు, సిబ్బంది ప్రవర్తనపై భక్తులు ఫిర్యాదు చేయొచ్చు.

## హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలం:

**-రవీంద్ర కుమార్**



**హైదరాబాద్, జనవరి 29 (నీలగిరి ఎక్స్ప్రెస్)**
2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ విమర్శించారు. డిక్లరేషన్ల పేరుతో, హామీల పేరుతో, గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని ఆయన ఆరోపించారు.
వంద రోజుల్లో హామీలను అమలు చేస్తామని చెప్పి, 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రవీంద్ర కుమార్ అన్నారు. అధికారంలోకి వచ్చిన రోజు నుండే హామీలపై రకరకాల సాకులతో కాలం వెళ్లదీస్తూ, కొన్ని పథకాలకు కొర్రీలు పెట్టి లబ్ధిదారులను తగ్గించే ప్రక్రియ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తో పాటు కాంగ్రెస్ నేతలంతా అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని, బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదంటూ అబద్ధాలు చెబుతున్నారని రవీంద్ర కుమార్ విమర్శించారు. 2021 లోనే కేసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో బట్టి విక్రమార్క పాల్గొన్నారని ఆయన గుర్తు చేశారు.

## మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా 2 నిమిషాలు మౌనం

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 30** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ, సుధీర్ రాంనాథ్ కేకన్ అధికారులు, సిబ్బంది తో కలిసి 2 నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం మహనీయులు తమ అమూల్యమైన ప్రాణాలను సైతం పణంగా పెట్టి ,పోరాడి ప్రాణ త్యాగం చేసి అసువులు బాసిన అమరవీరుల జ్ఞాపకార్థం కోసం స్మరించుకొనుటకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు వారికి 2 నిమిషాల మౌనం పాటించడం జరిగిందని తెలియజేశారు.

## ప్రభుత్వ కళాశాల నిర్మాణం ఓ చరిత్రాత్మకం కార్యక్రమం

**-షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్..**
**-కళాశాల నిర్మాణానికి ప్రముఖ వ్యాపారవేత్త సాయిబాబా స్టోన్ క్రషర్ మిల్ అధినేత వెంకటరామిరెడ్డి 4 లక్షల రూపాయల విరాళం..**



**షాద్ నగర్, జనవరి 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
షాద్ నగర్ పట్టణంలో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ఒక యజ్ఞ కార్యక్రమం లాంటిదని షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు సోమవారం నాడు ప్రముఖ వ్యాపారవేత్త వెంకట్రాంరెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాశిననాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతులమీదుగా 4 లక్షల రూపాయలు విరాళం అందజేశారు కళాశాల పేద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఓ యజ్ఞ కార్యక్రమం లాగా తీసుకున్నామని చెప్పారు కళాశాల నిర్మాణానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కళాశాల నిర్మాణంలో ప్రతి ఒక్కరు కృషి చేసి భాగస్వాములు కావాలన్నారు పేద విద్యార్థులకు విద్యను ఉపయోగపడి బావి భారత పౌరులుగా తీర్చిదిద్దే యజ్ఞం లాంటి ఈ కార్యక్రమంలో కాశీనాథ్ రెడ్డి, తిరుపతి రెడ్డి, అనంతం తదితరులు పాల్గొన్నారు..

## మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన షాద్ నగర్ వీర్ల పల్లి శంకర్



**షాద్ నగర్, జనవరి 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా షాద్ నగర్ పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనం గా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, నేతలు చెంది తిరుపతి రెడ్డి, కాశినాద్ రెడ్డి, రఘు నాయక్, అగ్గనూర్ బస్వ%శీ%, సాదిక్, ఖాదర్ ఘోరీ, శ్రీకాంత్ రెడ్డి దామోదర్ రెడ్డి,శ్రీనివాస్ , ఇబ్రహీం, అన్వర్ , ఖదీర్, మహబూబ్, శ్రీహరి, ముబారక్ అలీ ఖాన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వెనక్కు తగ్గని నరేంద్ర మోడీ.. ప్రజా ప్రతిఘటనే శరణ్యం సిపిఐ

**వనపర్తి, జనవరి 30(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** గత పార్లమెంట్ ఎన్నికల్లో 240 సీట్లకే పరిమితం కావటంతో నరేంద్ర మోడీ సంస్కరణల దూకుడు తగ్గిస్తారని భావించారని, వెనక్కు తగ్గటం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ అన్నారు. గురువారం సిపిఐ కార్యాలయంలో వనపర్తి జిల్లా కార్యవర్గ సమావేశం మోష అధ్యక్షతన జరిగింది. బాల నరసింహ ముఖ్యఅతిథిగా పాల్గొనిముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సొంతంగా మెజార్టీ లేకున్నా జమిలి ఎన్నికలకు చట్టం తెచ్చారన్నారు. వివాదాస్పద వక్ఫ్ బోర్డు చట్టం పై సెలెక్ట్ కమిటీ ఆమోదముద్ర వేసింది అన్నారు. మావోల ప్రభావిత అటవీ ప్రాంతాల్లో ఉన్నగనులను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు మావోలను వేటాడి చంపుతున్నారన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానం పైనే వ్యతిరేకత, మనుస్మృతి అమలు చేయాలన్న బలమైన ఆకాంక్షతో ముందుకే వెళుతుందన్నారు. అంబేద్కర్ పై అమిత్ షా వివాదాస్పద వ్యాఖ్యలు, ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ 1947లో స్వాతంత్రం రాలేదని, జనవరి 26 రామ మందిర నిర్మాణం తోనే వచ్చిందన్న ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ వ్యాఖ్యలు దీన్నే సూచిస్తున్నాయన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ గద్దర్ పై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పద్మశ్రీ అవార్డులు బిజెపి పెట్టే బిక్ష కాదని, ఆయా రంగాల్లో నిష్ణాతులకు ప్రతిభ ఆధారంగా ఇచ్చే పురస్కారమన్నారు. ప్రజా చైతన్యానికి గద్దర్ చేసిన




సేవలు ఎనలేనివన్నారు. బిజెపి రాజ్యాంగ వ్యతిరేక చర్యలను సమాజం ప్రతిఘటించి పోరాడాలన్నారు. ఉత్తరప్రదేశ్ ప్రయాగ మహా కుంభమేళాలో 30 మంది మృతి 60 మంది గాయపడటం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతికి సంతాపం తెలిపారు. మృతులుఒక్కొక్కరికి రూ. 50 ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. భద్రత ఏర్పాట్లు వైఫల్యానికి నైతికబాధ్యత వహించి సీఎం యోగినాథ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో 35 నుంచి 40% మంది రైతులకు రెండు లక్షల రుణమాఫీ కాలేదని వెంటనే అమలు చేయాలన్నారు. ఏదైనా ఒక పథకానికి నిధులను ఆపి అయిన, రైతు భరోసా నిధులు ఏకకాలంలో రైతుల ఖాతాల్లో వేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాలు అర్హులకే ఇవ్వాలని, కాంగ్రెస్ కార్యకర్తలకు ఇస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. గ్రామాల్లో సమస్యలను గుర్తించి పరిష్కారానికి ప్రజలను సమీకరించి పోరాడాలి అన్నారు. జిల్లాలో పలు గ్రామాలకు పార్టీని, ప్రజా సంఘాలను విస్తరించాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శికె విజయ రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు సీ. ఎన్ శెట్టి, శ్రీరామ్, రమేష్, అబ్రహం, రాబర్ట్, భాస్కర్, శ్రీహరి, గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీకి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, జనవరి 30(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** భారతదేశ స్వాతంత్రం కోసం శాంతియుతంగా ఎన్నో సత్యాగ్రహాలు, పోరాటాలు చేసి స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టిన పూజ్య బాపూజీ మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం ఉదయం ఐ.డి.ఒ.సి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు తో కలిసి మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూల మాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాపూజీ కుష్టు వ్యాధి గ్రస్తుల పట్ల ఎంతో ప్రేమ, ఆప్యాయత చూపించే వారని, కుష్టు వ్యాధి ఒక బ్యాక్టీరియా వల్ల వస్తుంది కానీ ఇది ఒకరి నుండి ఒకరికి సంక్రమించదని వారి పట్ల సమాజంలో ప్రేమ అభిమానం చూపించాలని బాపూజీ ప్రచారం చేసి వారికి ఆశ్రయం కల్పించారన్నారు. అందుకే మహాత్మా గాంధీ వర్ధంతి రోజున జాతీయ కుష్టు వ్యాధి నివారణ దినోత్సవంగా సైతం పాటిస్తామని తెలియజేశారు. కుష్టు వ్యాధి గ్రస్తులకు వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఏర్పాటు చేసిన పౌష్టికాహార ధాన్యం కోట్లను కలెక్టర పంపిణీ చేశారు. ఐ.డి. ఒ. సి లోని సిబ్బంది అందరితో కుష్టు వ్యాధి నివారణ దినోత్సవం పై ప్రతిజ్ఞ చేయించారు. నా కుటుంబంలో లేదా పొరుగువారిలో వారిలో లేదా సమాజంలో ఎవరికైనా చర్మంపై స్పర్శ కోల్పోయిన మచ్చలు



ఉండి, వాటిని తాకినప్పుడు లేదా వాటిపై నొప్పి కలిగించనప్పుడు తెలియక పోయినట్లైతే, లేదా కుష్టువ్యాధి కారణంగా కనిపించే అంగవైకల్యము ఏర్పడిన వారి పట్ల శ్రద్ధ వహిస్తానని మరియు వారి -నివాసానికి సమీపంలో ఉన్న ఏదైన ప్రభుత్వ సంస్థ నుండి పూర్తి చికిత్స తీసుకొనేలా సూచనలిస్తానని మహాత్మాగాంధీ వర్ధంతి రోజు కార్యక్రమంలో నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను. నాసొంత కుటుంబం సభ్యుల లాగా భావించి, వారికి నేను ప్రేమతో చికిత్స చేస్తానని మరియు ఏ విధమైన వివక్షత చూపకుండా వారి ఆత్మ గౌరవాన్ని పరిరక్షించేలా శ్రద్ధతో చికిత్స అందిస్తాను. కుష్టువ్యాధి పూర్తిగా నయమవుతుంది. సత్వర చికిత్స వలన అంగవైకల్యాలను నివారించవచ్చు. మరియు కుష్టువ్యాధి సోకిన వ్యక్తులపై వివక్షత చూపరాదు. కుష్టువ్యాధికి సంబంధించిన ఇలాంటి సందేశాలను సమాజంలో వ్యాప్తి చేస్తాను. మహాత్మగాంధీ కలలు కన్న విధంగా, సమీప భవిష్యత్తులో కుష్టువ్యాధి రహిత భారతదేశ నిర్మాణములో అందరితో కలిసి కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నానని ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా అధికారులు, కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చార్సౌ బీస్ చార్సవు దిన్ పేరిట గాంధీకి వినతి

## -వనపర్తి బి ఆర్ ఎస్ నాయకులు

**వనపర్తి, జనవరి 30(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** చార్ సవ్ భీస్,చార్ సవ్ దిన్ పేరిట జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యములో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ పట్టణ పార్టీ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమాళ్ళ.అశోక్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100రోజులలో హామీలు అన్ని అమలు చేస్తామని చెప్పి నేటికీ 420రోజులు గడిచినా రైతు భరోసా రైతు రుణ మాఫీ,రైతు బోనస్ యెగ్గొట్టిందని అదేవిధంగా మహిళకు 2500,తొలమ్ముంగారం,వృద్ధులకు 4000 ఫించన్లు



ఇస్తామని మోసం చేసిందని దుయ్యబట్టారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ బి.లక్ష్మయ్య, జాత్ర్ నాయక్, గంధం .పరంజ్యోతి, కౌన్సిలర్స్ బండారు కృష్ణ, నాగన్న యాదవ్,కంచే.రవి, ఉంగ్లమ్మ. తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, స్టార్ .రహీమ్, రమేష్ నాయక్, గులాం ఖాదర్ ఖాన్, ఇమ్రాన్ ,అవుల.రమేష్, బీచుపల్లి, నీలస్వామి, మురళీ సాగర్, డాక్టర్. డ్యానియాల్, కేశవులు, జోహెబ్బ్ హుస్సేన్, చిట్యాల. రాము, మాధవ్ రెడ్డి ,పి.సురేష్, మన్నెం,అరీఫ్, పాషా ,సాధిక్ ,ఖయ్యాం ,వజ్రాల. సాయిబాబా ,బండారు.శ్వేత,లక్ష్మణ్ గౌడ్ బ్రదర్స్, ఖలీల్, ఇంతియాజ్, వజ్రాల.రమేష్, తోట.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీజీ వర్ధంతి



**హైదరాబాద్, జనవరి 30(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** హైదరాబాద్ లో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగాని ర్వహించారు. హైదరాబాద్ లోని వనస్థలిపురం లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ జాతిపితగా మహాత్మా గాంధీ చూపించిన అహింసా మార్గంలో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని అన్నారు. దేశాభివృద్ధిలో మహాత్మా గాంధీ సూచనలను అనుసరిస్తూ యువత అడుగులు వేయాలని అన్నారు.సమాచార హక్కు చట్టం సాధన కమిటీ అన్నివేళలా ప్రజలకు సేవ చేసేందుకు ముందుంటుందని డాక్టర్.చంటి ముదిరాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియా రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్, రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి దీపక్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

## రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ హనుమాన్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ తలో 50 బస్తాల సిమెంట్ దేవాలయానికి విరాళం



**కడ్తాల్,జనవరి 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కడ్తాల్ మండల పరిధిలోని గానుగుమర్ల తండా గ్రామపంచాయతీ పరిధిలోని కానుగుబాయ్ తండాలో హనుమాన్ దేవాలయానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 50 బస్తాలు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ వెంకటేష్ 50 బస్తాలు, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 50 బస్తాలు సిమెంట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ..కడ్తాల్ మండలంలో నీ రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని బడుగు బలహీన వర్గాలను ఆదుకోవడంతోపాటు నలుగురికి ఉపయోగపడే గుడులు బడులకు కూడా తమ ట్రస్టు ద్వారా తోచిన సాయం అందిస్తున్నామని తెలిపారు. తమకు తోడుగా మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ కూడా చేదోడువాదోడుగా తన వంతు సాయాన్ని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ సువాలి పంతు మాజీ ఎంపిటిసి గోపాల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ నాయకులు పాండు శంకర్ రాజు భీమన్ మహేష్ కుమార్ నవీన్ లక్ష్మణ్ టీక్ లాల్ చందర్ మహేందర్ బాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు లింబాద్రి గుప్త.

# ఆమనగల్లు మున్సిపల్ కమిషనర్‌గా శంకర్ నియామకం

**ఆమనగల్లు, జనవరి 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఆమనగల్లు మున్సిపాలిటీకి కొత్త కమిషనర్‌గా శంకర్ నియమితులయ్యారు. ప్రస్తుతం సెక్రటేరియట్‌లో విధులు నిర్వహిస్తున్న ఆయనను ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఇక్కడికి బదిలీ చేశారు. త్వరలోనే ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇంతకుముందు కమిషనర్‌గా పనిచేసిన వసంతను జవహర్‌నగర్ కు బదిలీ చేశారు. శంకర్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు గట్టి పట్టుదలతో ముందుకు సాగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. పట్టణ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కొత్త కమిషనర్‌తో కలిసి పనిచేసేందుకు మున్సిపల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. శంకర్ తీసుకోనున్న చర్యలు, పాలనాపరమైన ప్రాధాన్యతలు ప్రజలలో ఆసక్తి రేకెత్తిస్తున్నాయి.

## లక్ష్మమ్మకు నివాళులర్పించిన సింగం శ్రీనయ్య



**ఆమనగల్, జనవరి 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఆమనగల్ మండలం ఆకుతోటపల్లి గ్రామంలో వల్లభుదాస్ లక్ష్మమ్మ ఇటీవల మృతి చెందారు. గురువారం ఆకు తోటపల్లి గ్రామంలో 10వ రోజు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి బిజేపి పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ సభ్యులు సింగం శ్రీనయ్య, వి. వీరేష్ గౌడ్, గ్రామ నాయకులు, పలువురు హాజరై లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సింగం శ్రీనయ్య వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదు వేల రూపాయలు అర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీకి లక్ష్మీనారయణ గుప్త నివాళి





**హైదరాబాద్,జనవరి 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

జాతిపిత మహాత్మగాంధీ వర్దంతి సందర్భంగా నివాళులు అర్పించిన రాష్ట్ర మహాసభ అధ్యక్షులు అమరావది లక్ష్మీనారయణ గుప్త . తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో మహాసభ అధ్యక్షులు అమరావది లక్ష్మీనారయణ గుప్త ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంధ్భంగా మాట్లాడుతూ .. మహాత్ముడు చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా అమరావది లక్ష్మీనారయణ గుప్త సూచించారు. ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా మాట్లాడుతూ.. 'ఆరోగ్యమే మహాభాగ్యం' అని గాంధీ చెప్పిన మాటలను గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యమైన జీవనశైలి అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి కొండ్లె మల్లికార్జున గుప్త, యువజన సంఘం అధ్యక్షులు ఇరుకుల్లు రామకృష్ణ గుప్త, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మహాత్మా గాంధీ



**సిద్దిపేట, జనవరి 30( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మరియు సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి సందర్భంగా సిద్దిపేటలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గంప శ్రీనివాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయితారత్నాకర్ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి మాంకాల నాగరాణి జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి మర్యాల వాణి జిల్లా కోశాధికారి మాంకాల నవీన్ కుమార్ సిద్దిపేట డివిజన్ చైర్మన్ చింత ప్రసాద్ నాయకులు మర్యాల వీరేశం తదితరులు పాల్గొన్నారు

## జూపల్లి గ్రామంలో ఘనంగా గాంధీ వర్ధంతి



**చారకొండ, జనవరి 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

చారకొండ మండలంలోని జూపల్లి గ్రామంలో ఈరోజు గాంధీ యువజన సంఘం ఆధ్వర్యంలో గాంధీజీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాంధీ యువజన సంఘం అధ్యక్షులు పరంజ్యోతి, సెకరెటరీ షేక్ కాజా, చాంద్ బికన్, మహేష్, కృష్ణ, సోనా, జాంగిర్, ఖలీల్, చిరంజీవి, యాసిన్, షఫీ, గ్రామ యువ నాయకులు ఎండి సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ వర్ధంతి





**హైదరాబాద్ జనవరి 30( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు.

## రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం ను కలిసిన కడ్తాల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోతుగంటి అశోక్



**కడ్తాల్, జనవరి 30 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం ను చెంగిచెర్ల లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన పలు విషయాలను చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడ్తాల మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోతుగంటి అశోక్, అన్మా పల్లి మాజీ సర్పంచ్ శంకర్, కల్వకుర్తి అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ తుమ్మలూరు పురుషోత్తం, తలకొండపల్లి ఎస్సీ సెల్ మాజీ మండల అధ్యక్షులు ఏదుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ ఉపాధ్యాయులు ఉన్నారు

-ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయిలో నిలిచారు

-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

-మానవుని స్థితిగతులను సమాజంలో ఉన్నత విలువలను ఇచ్చేది చదువు

-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య

-శివకుమారి శశిధర్ ఉపాధ్యాయురాలు పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డిఅందే బాబయ్య



**షాద్ నగర్, జనవరి 30(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

షాద్ నగర్ పట్టణంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు శివకుమారి శశిధర్ గారి పదవీ విరమణ వేడుకలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి గారు,అందే బాబయ్య గార్లు పాల్గొని,సన్మానించారు.వారితో పాటు దేపల్లి అశోక్ గౌడ్,ప్యాట అశోక్ ,రమేష్,పిట్టల సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైందని,తరగతి గదుల్లో దేశం యొక్క భవిష్యత్తుకు భావిభారత నిర్మాణానికి నిర్మాతలు ఉపాధ్యాయులని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ ఉపాధ్యాయులు పని చేస్తున్నారని,అందుకోసం ప్రభుత్వ పాఠశాలల్లో చదుకుంటున్న విద్యార్థులు అవకాశాలు లేక ఇక్కడ చదువుకుంటున్నాము అనే భావన లేకుండా ఉండాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న అనేక మంది ఉన్నత స్థాయిలో నిలిచారని,రాష్ట్రపతి గా ఎన్నికైన అబ్దుల్ కలాం గారు కావొచ్చు ఇంకా అనేక మంది శాస్త్రవేత్తలు కావొచ్చు అదేవిదంగా సమాజాన్ని ప్రభావితం చేసే రాజకీయ నాయకులు ముఖ్యమంత్రులు ఉన్నారని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవడం పేదరికంగా భావించొద్దని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్యాఅర్హతలు ఉండి మరియు ఎన్నో పరీక్షలు నెగ్గి వచ్చిన ఉపాధ్యాయులు ఉంటారని అన్నారు. కావున ప్రభుత్వ పాఠశాలలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా అందే బాబయ్య గారు మాట్లాడుతూ మానవుని యొక్క స్థితి గతులను మరియు సమాజంలో ఉన్నత విలువలను ఇచ్చేది చదువు ఒక్కటే అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవడం పేదరికంగా భావించకుండా ఉన్నత లక్ష్యాలతో విద్యార్థులు ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దాసరి జగన్ పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న కేవీఎన్ రెడ్డి

**వెల్దండ, జనవరి 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్**

వెల్దండ మండల కేంద్రానికి చెందిన దాసరి జగన్ పదవి విరమణ పొందిన సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కె.వి.ఎన్. రెడ్డి మరియు ఎంఈఓ శంకర్ నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కల్వకుర్తి మండలంలోని మాచర్ల గ్రామంలోని ప్రైమరీ స్కూల్ ఆవరణలో ఘనంగా నిర్వహించబడింది. దాసరి జగన్ దంపతులను శాలువతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపాధ్యాయులు, మిత్రులు, బంధువులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కె.వి.ఎన్. రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఉద్యోగి జీవితంలో పదవి విరమణ





సర్వసాధారణమని, ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తారని కొనియాడారు. ఉపాధ్యాయుల పట్ల ప్రేమానురాగాలు చూపించి, వారి సూచనలను పాటించడం ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలు అవరోహించగలరని చెప్పారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు కాయితి విజయకుమార్ రెడ్డి, పర్వత్ రెడ్డి, గుద్దటి జనార్ధన్, రామార్జున్, గుద్ధ మహేష్, అంజయ్య, పెద్దయ్య, గడుసు పెంటయ్య, ఎండి అన్వర్ పాషా, లక్ష్మారెడ్డి, జంగయ్య గౌడ్, చెన్నయ్య, మల్లయ్య, చంద్రశేఖర్, ప్రభాకర్, బాలయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ వర్ధంతి.. నివాళు లర్పించిన రవీందర్ గుప్త






**ఇబ్రహీంపట్నం,జనవరి 30 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
భారత జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా యాచారం మండల కేంద్రంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు పీఆర్జీ ఫౌండేషన్ అధ్యక్షులు ప్రొద్దుటూరి రవీందర్ గుప్త . ఈ సందర్భంగా మాట్లాడుతూ... సత్యం, అహింసతో పాటు మానవాళికి ఆయన చేసిన సేవలు భవిష్యత్ తరాలకు నిత్యం స్ఫూర్తినిస్తూనే ఉంటాయని రవీందర్ గుప్త పేర్కొన్నారు. గాంధీ వారసత్వాన్ని కొనసాగిస్తూ, విలువలను కాపాడుకుంటూ.. శాంతి, సామరస్యం, న్యాయం కోసం కృషి చేద్దామని రవీందర్ గుప్త పిలుపునిచ్చారు. యాచారం




మండల తక్కలపల్లి లో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.వాసవి క్లబ్ ( ZC ) ప్రొద్దుటూరి సురేందర్ గుప్త మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... జాతిపితగా మహాత్మా గాంధీ చూపించిన అహింసా మార్గంలో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని అన్నారు. దేశాభివృద్ధిలో మహాత్మా గాంధీ సూచనలను అనుసరిస్తూ యువత అడుగులు వేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి రాజు గుప్త , తడకమళ్ళ లక్ష్మణ్ గుప్త , గుదేటి ప్రవీణ్ కుమార్ గుప్త, కొండ నరేష్ గుప్త, కొండోజు రామాచారి, పరమేష్, తదితరులు పాల్గొన్నారు


# నేడే శ్రీశైల మహా క్షేత్రానికి మహా పాదయాత్ర

**-నిర్ణహించిన గురుస్వామి కమ్మరిభూపాలాచారి**
**-సుమారుగా నాలుగు నుండి ఐదు వందల మంది శివస్వాములతో మహా పాదయాత్ర**



**షాద్ నగర్, జనవరి 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నేడే షాద్ నగర్ నియోజకవర్గం జిల్లేడు చౌదరి గూడెం మండల పరిధిలోని పెద్దయెల్కిచర్ల నుండి శ్రీశైలం వరకు మహా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు గురుస్వామి కమ్మరిభూపాలాచారి తెలిపారు. ఈ సందర్భంగా గురుస్వామి భూపాలచారి మాట్లాడుతూ... భ్రమరాంబిక మల్లికార్జున స్వామివారి దివ్యదర్శనానికి శివ స్వాములు మహా పాదయాత్ర తీసుకుని ముందుకు వస్తున్నటువంటి స్వాములకు స్వాగతం ఈ మానవ జన్మలో శ్రీశైలం పుణ్యక్షేత్రానికి పాదయాత్ర చేయటం అంటే ఎంతో భాగ్యం చేసుకొని ఉండాలి ఈ మహాపాద యాత్రలో పాల్గొన్న స్వాములకు ఆ పార్వతీ పరమేశ్వరుల కృప ఉంటుంది అని చెప్పుకొచ్చారు. కార్యక్రమంలో గురుస్వాములు,వివిధగ్రామాల స్వాములు పాల్గొన్నారు.

# భారతదేశంలో ఉత్తమ పోలీసింగ్ 2022-2023 అవార్డ్ దక్కించుకున్న తెలంగాణ



**హైదరాబాద్, జనవరి 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ రాష్ట్రం 2022-2023 సంవత్సరానికి భారతదేశంలో అత్యుత్తమ పోలీసులున్న రాష్ట్రాల జాబితాలో మొదటి స్థానాన్ని పొందింది. ఈ జాబితాను ఇండియా జస్టిస్ రిపోర్ట్-2022 విడుదల చేసింది. ఇందులో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, ఒడిశా వరుసగా రెండో, మూడో, నాలుగో స్థానాలను దక్కించుకున్నాయి. పోలీసుల నిర్ణయాలు, అత్యంత నైపుణ్యం కలిగిన అధికారులు, పౌర-స్నేహపూర్వక కార్యక్రమాలు, ఆధునికీకరణ మరియు పారదర్శకత వంటి పలు సూచికలను ఆధారంగా చేసుకొని ఈ ర్యాంకులను వెల్లడించారు. తెలంగాణ పోలీస్ శాఖ వారు అధునాతన టెక్నాలజీ ఉపయోగంతో, పౌరులకు మరింత సురక్షిత వాతావరణాన్ని అందించడానికి చేస్తున్న కృషి ఫలితంగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన పౌర-స్నేహపూర్వక కార్యక్రమాలు మరియు పారదర్శక విధానాలు తెలంగాణ పోలీసులను ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిపాయి.

# కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



**కల్వకుర్తి, జనవరి 30 (నీలగిరి ఎక్స్ రెస్)**
కల్వకుర్తి పట్టణ పరిధిలో ఈరోజు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, పసుపుల సుదర్శన్ రెడ్డి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు శానవాజ్ ఖాన్, గోరేటి శ్రీనివాసులు, కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పసుపుల రమాకాంత్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి పట్టణంలో ఆన్‌లైన్ మోసం కేసు నమోదు

**కల్వకుర్తి, జనవరి 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి పట్టణ పరిధిలో సూర్య ప్రకాష్ తండ్రి శ్రీనివాసులు కల్వకుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. 25 (2024)న అమీర్ అనే వ్యక్తి డెకథ్లాన్ మొబైల్ యాప్ గురించి వివరిస్తూ, అందులో ఇన్వెస్ట్ చేస్తే రోజువారి ఆదాయం వస్తుందని నమ్మించి, 1,48,940 రూపాయలు పెట్టుబడి పెట్టించాడు. కానీ ఆ రూపు నుంచి ఎలాంటి ఆదాయం రాకపోవడంతో, సూర్య ప్రకాష్ మోసపోయినట్లు గ్రహించి సైబర్ క్రైమ్ పోర్టులో రిపోర్ట్ చేయడం జరిగింది. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నదని ఎస్ఐ వివరించారు. ఎవరు కూడా అటువంటి యాప్ పెట్టుబడి పెట్టొద్దని, మరియు డెకథ్లాన్ యాప్ వంటి సైబర్ ఫ్రాడ్స్ గురించి ఆన్లైన్లో పెట్టుబడి పెట్టమని చెప్పినప్పుడు మోసపోకండి అని కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి హెచ్చరించారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న అద్దంకి దయాకర్



**కుత్బుల్లాపూర్, జనవరి 30 (నీలగిరి ఎక్స్ప్రెస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ సాయి బాబా ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి గురువారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి ఈరోజు ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ మరియు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుదీర్ రెడ్డి, అరవింద్ నాయుడు, రాములు నాయక్, ఇంద్రజిత్, సల్మాన్ రాజ్, రంగయ్య, మల్లికార్జున్, రవీందర్, తులసి దాస్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# జూపల్లి గ్రామంలో జంతుక బాలయ్య కుటుంబానికి జూపల్లి భాస్కర్ రావు చేయూత



**చారకొండ, జనవరి 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
చారకొండ పరిధిలోని జూపల్లి గ్రామంలో ఇటీవల జంతుక బాలయ్య మరణించిన విషయం తెలుసుకున్న వెల్దండ సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు మానవతా హృదయంతో 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ జగపతి, జూపల్లి భాస్కరరావు, యువసేన మండల అధ్యక్షుడు ఎండి సిరాజ్, ప్రశాంత్, సూగురి రామస్వామి, దయానంద్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# గుండాల గ్రామంలో అమ్మవారికి పట్టు చీరలు సమర్పణ


**వెల్దండ, జనవరి 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**




వెల్దండ మండల పరిధిలోని గుండాల గ్రామంలోని శ్రీ అంబ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో గునుగంటి మధుసూదన్ రావు (జే పల్లి, ఐఐటీ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్) ఈరోజు 43 పట్టు చీరలను అమ్మవారికి సమర్పించారు. ఈ పట్టు చీరలను ప్రతి శుక్రవారం విశేష పర్వదినములు మరియు 2025 మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సమర్పించినట్లు మధుసూదన్ రావు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రతీ శుక్రవారం, దేవి నవరాత్రులు, శ్రావణమాసం విశేషాలు, పండుగలు మరియు బ్రహ్మోత్సవాలకు పట్టు చీరలు మరియు పూలమాలను సమర్పిస్తూ, అమ్మవారి సేవలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులై, దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని గునుగంటి మధుసూదన్ రావు అన్నారు.

# ఊరుకొండ మండలంలో ఎంపీటీసీ & జడ్పిటిసి ఎన్నికల నోటీసు

**ఊరుకొండ, జనవరి 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**



ఊరుకొండ మండల పరిధిలోని పంచాయతీ కార్యాలయల నోటీస్ బోర్డ్ పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంపీటీసీ & జడ్పిటిసి ఎన్నికల నిమిత్తము 2011 జనాభా లెక్కల ప్రకారం 2019 ఎన్నికల సమయంలో గల గ్రామాలను ఎంపీటీసీ నియోజకవర్గం వారిగా ఈరోజు ప్రదర్శించడం జరిగింది. ఈ పట్టికలో గ్రామాల జనాభా పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే, తేదీ 31/1/2025 నాడు ఎంపీడీవో కార్యాలయంలో లిఖితపూర్వకంగా తెలియజేయవచ్చు అని ఊరుకొండ ఎంపీడీవో పేర్కొన్నారు.

# ఘనంగా మహాత్మాగాంధీ వర్ధంతి

**ఆలేరు ఆర్సీ, జనవరి 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో గురువారం రోజు బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మహాత్ముని విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం ఈరోజుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు పూర్తయిన ఇప్పటివరకు ఎన్నికలలో ఇచ్చిన 420 హామీలు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వానికి జ్ఞానోదయం ప్రసాదించాలంటూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మండేలయ స్వామి గుడి నిర్మాణ భూమి పూజలో పాల్గొన్న భూపతి రెడ్డి, వెంకటయ్య గౌడ్

**వెల్దండ, జనవరి 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



చ్ యెన్నం భూపతిరెడ్డి, వెల్దండ సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, చిన్నం కృష్ణయ్య, రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షుడు నకిరేకంటి శ్రీనివాసులు, యెన్నం విజేందర్ రెడ్డి, తాటికొండ కృష్ణారెడ్డి, వెల్దండ బిజెపి మండల అధ్యక్షుడు కురుమిద్దె యాదగిరి, వెల్దండ రజక సంఘం అధ్యక్షుడు రేవెల్లి రవి, సంఘం సభ్యులు బాలస్వామి, ఏ. శీనయ్య, ఎస్. సత్యనారాయణ, రాఘవేందర్ రాజు, సాయి బిక్షపతి, మస్తాన్, రమేష్, శ్రీరాములు, లక్ష్మీనారాయణ, రేవెల్లి శ్రీనివాసులు, మల్లేష్, బాలరాజు మరియు తిరుపతి రెడ్డి ఎర్ర శీను తదితరులు పాల్గొన్నారు.


## నాలుగేళ్ల బాలుడికి హెచ్‌ఎంపీవీ..




(నీలగిరి ఎక్స్ ప్రెస్):-హైదరాబాద్

నాలుగేళ్ల బాలుడికి హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ సోకింది. ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. బాలుడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని చెప్పారు. గుజరాత్‌లో ఈ కేసుల సంఖ్య 8కి చేరినట్లు వెల్లడించారు. జనవరి 28న అహ్మదాబాద్‌లోని గోటా ప్రాంతానికి చెందిన నాలుగేళ్ల బాలుడు జ్వరం, దగ్గుతో బాధపడ్డాడు. ఎస్‌జీవీపీ ఆసుపత్రిలో అడ్మిట్ కావడంతో వైద్య పరీక్షలు నిర్వహించారు. దీంతో ఆ బాలుడికి హెచ్‌ఎంపీవీ సోకిందని అదే రోజున నిర్ధారించినట్లు అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారి తెలిపారు. ఆ బాలుడు ఇటీవల విదేశాల్లో ప్రయాణించినట్లు చెప్పారు. కాగా, గుజరాత్‌లో ఇప్పటి వరకు 8 హెచ్‌ఎంపీవీ కేసులు నమోదయ్యాయి. అహ్మదాబాద్‌లో ఏడు, సబర్కాంత జిల్లాలో ఒక కేసు వెలుగుచూశాయి. అహ్మదాబాద్‌లోని ఆసుపత్రుల్లో చేరిన ఆరుగురు రోగులను పూర్తిగా కోలుకున్న తర్వాత డిశ్చార్జ్ చేసినట్లు అధికారులు వెల్లడించారు.

## భారత్ కు రానున్న ఓపెన్ ఏఐ సీఈఓ..




హైదరాబాద్(నీలగిరి ఎక్స్ ప్రెస్):

చాట్‌జీపీటీ మాతృసంస్థ ఓపెన్ ఏఐ సీఈవో శామ్ ఆల్ట్‌మన్ త్వరలో భారత్‌కు రానున్నారు. వచ్చే వారంలో భారత్‌లో పర్యటించి ఇక్కడి అధికారులతో భేటీ అవుతారని సమాచారం. భారత్‌లో ఓపెన్ ఏఐ న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొంటోంది. మరోవైపు చైనా ఏఐ డీప్‌సీక్ రాకతో ఈ విభాగంలో గట్టి పోటీ నెలకొంది. ఈ తరుణంలో ఆల్ట్‌మన్ పర్యటన చేపట్టనుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. ఫిబ్రవరి 5న ఢిల్లీకి వచ్చే అవకాశం ఉందని, అయితే షెడ్యూల్‌లో మార్పు ఉండొచ్చని అంతర్జాతీయ మీడియా కథనాలు చెబుతున్నాయి. అయితే దీనిపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు.

## నోబెల్ శాంతి బహుమతికి మస్క్ నామినేట్

వాషింగ్టన్(నీలగిరి ఎక్స్ ప్రెస్):



అమెరికన్ బిలియనీర్ ఎలాన్ మస్క్ ఈ ఏడాది నోబెల్ శాంతి పురస్కారానికి నామినేట్ అయ్యారు. వాక్ స్వాతంత్ర్యం, మానవ హక్కుల రక్షణ కోసం చేస్తున్న కృషికి గుర్తింపుగా ఆయన పేరు నామినేట్ అయ్యిందని యూరోపియన్ పార్లమెంట్ సభ్యుడు బ్రాంకో గ్రిమ్స్ తన ఫేస్‌బుక్ పోస్ట్‌లో వెల్లడించారు.ఎలాన్ మస్క్ పేరును నామినేట్ చేస్తూ నార్వే నోబెల్ కమిటీ ముందు పిటిషన్ దాఖలైనట్టు గ్రిమ్స్ తెలిపారు. టెస్లా, స్పేస్-ఎక్స్ సంస్థలకు సీఈవోగా ఉన్న ఎలాన్ మస్క్‌ను ట్రంప్ సర్కార్ 'డోజ్' హెడ్‌గా నియమించింది.

## మోనాలిసాకు బాలీవుడ్ చాన్స్

మహా కుంభ మేళా(నీలగిరి ఎక్స్ ప్రెస్):



మహా కుంభ మేళాలో వైరల్ అయిన మోనాలిసా భోస్లే (16) బాలీవుడ్ చాన్స్ దక్కించుకుంది. హిందీ సినిమా 'ది డైరీ ఆఫ్ మణిపూర్'తో ఆమె తెరంగేట్రం చేయనుంది.రచయిత, దర్శకుడు సనోజ్ మిశ్రా ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో తెలిపిన వివరాల ప్రకారం, ఆయన మధ్యప్రదేశ్‌లోని ఖర్గోన్‌లో ఉంటున్న మోనాలిసాను, ఆమె కుటుంబ సభ్యులను కలిశారు. ఈ సినిమాలో నటించేందుకు ఆమె సంతకం చేసింది. చిత్రీకరణ ఫిబ్రవరిలో ప్రారంభమవుతుంది. ఇతర వివరాలను ఇరువురూ వెల్లడించలేదు.

# దీక్ష విరమించాం పోరాటం కాదు!


**- ప్రజా ఏక్తా పార్టీ అధినేత బోనాల శ్రీనివాస్**

హైదరాబాద్, జనవరి 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)



తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలనే డిమాండ్‌తో ప్రజా ఏక్తా పార్టీ అధ్యక్షుడు బోనాల శ్రీనివాస్ చేపట్టిన అమరణ నిరాహార దీక్ష విరమించినా, ఉద్యమం మాత్రం కొనసాగుతుందని స్పష్టం చేశారు. పొట్టి శ్రీరాములు పేరు యథావిధిగా కొనసాగాలని ప్రభుత్వ ప్రకటన వచ్చే వరకు పోరాటం ఆగదని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. 'తెలుగు రాష్ట్రాల ఆవిర్భావానికి మూలకారణమైన మహనీయుడు పొట్టి శ్రీరాములు. ఆయన త్యాగఫలం వల్లే ఇవాళ తెలుగు ప్రజలకు రెండు రాష్ట్రాలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు ఆ పదవిలో కూర్చోవడానికి కారణం కూడా ఆయన ఉద్యమమే. అలాంటి వ్యక్తి పేరు మీదున్న విశ్వవిద్యాలయాన్ని మార్చాలనుకోవడం దారుణం" అని బోనాల శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'పొట్టి శ్రీరాములు కేవలం ఓ సామాజిక వర్గానికో, ప్రాంతానికో పరిమితమైన వ్యక్తి కాదు. ఆయన త్యాగం భారతదేశానికి గర్వకారణం. కోట్లాది మంది తెలుగువాళ్లకు వెలుగునిచ్చిన మహనీయుడు. ఆయన పేరును తొలగించడం మట్టికరిపించేదిలేదు!" అని స్పష్టం చేశారు. దీక్ష విరమించాం. కానీ పోరాటం విరమించలేం. పొట్టి శ్రీరాములు పేరు కొనసాగించాలన్న డిమాండ్‌పై రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన వచ్చే వరకు మా ఉద్యమం కొనసాగుతుంది. భవిష్యత్తులో ఎలాంటి కార్యాచరణ ఉండబోతుందో నాలుగు ఐదు రోజుల్లో వెల్లడిస్తాం" అని బోనాల శ్రీనివాస్ ప్రకటించారు. అమరజీవి పొట్టి శ్రీరాములకు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, త్వరలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు వినతిపత్రం అందజేయనున్నట్లు బోనాల శ్రీనివాస్ తెలిపారు. "ఢిల్లీకి వెళ్లి అధికారికంగా మా డిమాండ్‌ను ప్రభుత్వానికి తెలియజేస్తాం. అమరజీవి పొట్టి శ్రీరాములు అభిమాన సంఘం అధ్యక్షుడు నాగాంజనేయులు తో కలిసి ఈ కార్యాచరణను ముందుకు తీసుకెళ్తాం" అని వివరించారు. "తెలుగు ప్రజల గౌరవానికి భంగం కలిగించే ఏ నిర్ణయాన్నీ మేం సహించం. పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగాన్ని తక్కువ చేయాలని చూసే ప్రభుత్వానికైనా, రాజకీయ పార్టీలకైనా గట్టి బుద్ధి చెప్పే వరకు మా పోరాటం ఆగదు!" అని బోనాల శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# బ్రోన్కైటిస్ - రకాలు, లక్షణాలు, మరియు నివారణ




**హైదరాబాద్, జనవరి 30**(నీలగిరి ఎక్స్ ప్రెస్):

బ్రోన్కైటిస్ అనేది ఊపిరితిత్తులలోని బ్రోన్చియల్ ట్యూబ్స్ వాపు. బ్రోన్కైటిస్ ఉన్న వ్యక్తులు తీవ్రమైన దగ్గుతో పాటు, దట్టమైన రంగు మారిన శ్లేష్మాన్ని ఉత్పత్తి చేస్తారు. ఈ వ్యాధి రెండు ప్రధాన రకాలుగా ఉంటుంది: తీవ్రమైన బ్రోన్కైటిస్ మరియు దీర్ఘకాలిక బ్రోన్కైటిస్.

రకాలుజి

**తీవ్రమైన బ్రోన్కైటిస్:**

సాధారణంగా జలుబు లేదా శ్వాసకోశ సంక్రమణ కారణంగా సంభవిస్తుంది.

ఛాతీ జలుబుగా కూడా పిలుస్తారు, సాధారణంగా 7-10 రోజుల్లో నయం అవుతుంది.

**దీర్ఘకాలిక బ్రోన్కైటిస్:**

తరచుగా ధూమపానం వల్ల శ్వాసనాళాల వాపు మరియు శాశ్వత చికాకు ఉంటుంది.

లక్షణాలు మూడు నెలల నుండి రెండు సంవత్సరాల వరకు ఉంటాయి మరియు వైద్య సంరక్షణ అవసరం ఉంటుంది.

**లక్షణాలు:**

బ్రోన్కైటిస్ యొక్క లక్షణాలు సాధారణ జలుబు మరియు ఇతర శ్వాస సమస్యలతో కలిసిపోతాయి, కానీ దీర్ఘకాలిక దగ్గు ప్రధాన లక్షణం:

ఛాతీ రద్దీ మరియు అసౌకర్యం.

రంగు మారిన శ్లేష్మం ఉత్పత్తి.

ఊపిరి పీల్చుకోవడంలో ఇబ్బంది.

ఛాతీ నుండి శబ్దాలు (ఈలలు, గురక).

**తీవ్రమైన బ్రోన్కైటిస్ లక్షణాలు:**



చలి మరియు శరీర నొప్పులు. ఉబ్బిన మరియు ముక్కు కారటం. తక్కువ జ్వరం.

**దీర్ఘకాలిక బ్రోన్కైటిస్ లక్షణాలు:**

సుదీర్ఘ కాలం (3 నెలల నుండి 2 సంవత్సరాల) దగ్గు.

ఛాతీ లో అసౌకర్యం. కారణాలు తీవ్రమైన బ్రోన్కైటిస్ సాధారణ జలుబు లేదా ఫ్లూ వైరస్ల వల్ల కలిగేది. కొన్ని సందర్భాల్లో, ఇది బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ వల్ల కూడా సంభవించవచ్చు. దీర్ఘకాలిక బ్రోన్కైటిస్ తరచుగా ధూమపానం లేదా గాలి కాలుష్యం వల్ల కలుగుతుంది.

**సాధారణ కారణాలు:**

గాలి నుండి విష వాయువులు, దుమ్ము లేదా రసాయన పొగలను పీల్చడం.

స్మోకింగ్ చేయడం లేదా స్మోకింగ్ చేసే వ్యక్తి సమీపంలో ఉండటం.

తక్కువ రోగనిరోధక శక్తి ఉన్న వ్యక్తులు (వృద్ధులు, చిన్న పిల్లలు, శిశువులు).

**నిర్ధారణ**

బ్రోన్కైటిస్ నిర్ధారణలో వైద్యులు వివిధ పరీక్షలు చేస్తారు:

**కఫ పరీక్షలు**: శ్లేష్మాన్ని పరీక్షించడం.

ఛాతీ ఎక్స్-రే: న్యుమోనియా వంటి సమస్యలను గుర్తించడానికి.

**పల్మనరీ ఫంక్షన్ పరీక్ష:** ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పరీక్షించడానికి.

నివారణ మరియు చికిత్స

**బ్రోన్కైటిస్ నివారణ చర్యలు:**

**ధూమపానం మానుకోండి:** క్రానిక్ బ్రోన్కైటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**తరచుగా చేతులు కడగండి:** వైరల్ ఇన్ఫెక్షన్లను నివారించండి.

**ఫేస్ మాస్క్ ధరించండి:** పొగలు మరియు ధూళి నుండి రక్షించుకోండి.


హోమియోపతిలో కూడా ఈ వ్యాధికి చక్కని పరిష్కారం ఉంటుంది. వాతావరణ మార్పులను బట్టి చికిత్సను ఇస్తే, పూర్తిస్థాయిలో వ్యాధి నివారణ సాధ్యమవుతుంది.

**-డాక్టర్. వాస సింధూజ**

# వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్లు

**- సీఎంకు ముత్తినేని కృతజ్ఞతలు**

(నీలగిరి ఎక్స్ ప్రెస్):-హైదరాబాద్



ఉన్నత విద్యలో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు గురువారం సీఎంను కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లలో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. స్వయంగా సీఎం చేతుల మీదుగా వికలాంగురాలికి ఇందిరమ్మ ఇండ్ల ఉత్తర్వులు ఇవ్వటం అభినందనీయమ న్నారు. దీంతో సీఎం వికలాంగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. అందుకే వికలాంగుల ఆత్మబంధువయ్యారని పేర్కొన్నారు. దావోస్ నుంచి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి రూ. 1,78,950 కోట్ల పెట్టుబడులను ఆకర్షించారనీ, తద్వారా 49,500 ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత రికార్డు స్థాయిలో గతేడాదితో పోలిస్తే నాలుగు రెట్లకు మించి పెట్టుబడులు తీసుకుని రావటం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

# బిజినెస్

## ట్రంప్ పాలసీలపై కొనసాగుతున్న అనిశ్చితి.. మరో జీవిత కాల గరిష్టానికి బంగారం.. రూ.94 వేలు దాటిన వెండి..!



బంగారం అంటే ప్రతి ఒక్కరికీ ఎంతో ఇష్టం.. అందునా భారతీయ మహిళలు ప్రాణం పెడతారు. ప్రతి పండక్కీ, శుభ కార్యానికి, కుటుంబ వేడుకలకు అవకాశం ఉంటే బంగారం కొనుగోళ్లకు ప్రాధాన్యం ఇస్తారు. వెసులుబాటు లేకుంటే ఉన్న బంగారు ఆభరణాలే ధరిస్తారు. ద్రవ్యోల్బణం నేపథ్యంలో బంగారం పెట్టుబడికి ఆల్టర్నేటివ్ మార్గంగా కూడా ఉంది. అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ అమలు చేసే దిగుమతి సుంకాలు, ఇతర టారిఫ్‌లపై ఇంకా మబ్బు తెరలు వీడలేదు. ట్రంప్ విధానాల్లో స్పష్టత వచ్చే వరకూ బంగారం ధరలు ధగధగ మెరుస్తూనే ఉంటాయి. గురువారం వరుసగా రెండో రోజు దేశ రాజధాని ఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.50 వృద్ధితో రూ.83,800లతో మరో జీవిత కాల గరిష్టాన్ని తాకింది. బుధవారం తులం (99.9శాతం స్వచ్ఛత) ధర రూ.83,750 వద్ద స్థిర పడింది. గురువారం 99.5శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.50 పెరిగి జీవిత కాల గరిష్ట స్థాయి రూ.83,400 వద్ద ముగిసింది. బుధవారం ఇదే బంగారం తులం (99.5 శాతం) ధర రూ.83,350 వద్ద ముగిసింది. గురువారం కిలో వెండి ధర రూ.1,150 వృద్ధితో రూ.94,150 పలికింది. బుధవారం ఇదే కిలో వెండి ధర రూ.93,000 వద్ద నిలిచింది. మల్టీ కమోడిటీ ఎక్స్చేంజ్ (ఎంసీఎక్స్)లో గోల్డ్ కాంట్రాక్ట్స్ ఫిబ్రవరి డెలివరీ తులం బంగారం ధర రూ. 575 (0.72 శాతం) వృద్ధితో రూ.80,855 మరో జీవిత కాల గరిష్టాన్ని తాకింది. ఏప్రిల్ కాంట్రాక్ట్స్ తులం బంగారం ధర రూ.541 (0.67 శాతం) పెరిగి రూ.81,415 వరకూ ట్రేడయింది. కామెక్స్ గోల్డ్‌లో బంగారం ధర గత వారం రోజులుగా 2.5శాతం పెరిగింది. కిలో వెండి మార్చి డెలివరీ ధర రూ.1,050 (1.14 శాతం) పెరిగి రూ.92,916లకు చేరుకుంది. గురువారం ఇదే కిలో వెండి ధర రూ.91,866 వద్ద స్థిర పడిన సంగతి తెలిసిందే.

## మరోసారి ఉద్యోగుల తొలగింపుకు సిద్ధమైన అమెజాన్



టెక్ ప్రపంచంలో ఎప్పుడేం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. కృత్రిమ మేధ (ఏఐ) రాక, ఆర్థిక మందగమనం, వ్యయ నియంత్రణ చర్యల పేరిట టెక్ దిగ్గజాలు మెటా, ఫేస్‌బుక్, అమెజాన్, గూగుల్ సహా పలు కంపెనీలు లేఆఫ్స్‌కు తెగబడుతున్నాయి. ఆయా సంస్థలు గత ఐదేళ్లలో వేల సంఖ్యలో ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించాయి. కొలువుల కోత ఎప్పుడు తమకు ఎసరు పెడుతుందనే గుబులుతో టెకీలు బిక్కుబిక్కుమంటున్నారు. ఇక కొత్త ఏడాదిలోనూ కొలువుల కోత సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నాయి. తాజాగా ఇ-కామర్స్ దిగ్గజ సంస్థ అమెజాన్ మరోసారి భారీ స్థాయిలో ఉద్యోగుల తొలగింపుకు సిద్ధమైంది. తాజారౌండ్‌లో కమ్యూనికేషన్ విభాగానికి చెందిన ఉద్యోగులను ఇంటికి పంపించేందుకు రెడీ అయ్యింది. కార్యాచరణను సమర్థవంతంగా మార్చడంతో పాటు ఖర్చులను తగ్గించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది. అమెజాన్ కార్యకలాపాల సమర్థతను పెంచేందుకు ఉద్యోగుల తొలగింపు సహాయపడుతుందని కంపెనీ అభిప్రాయపడింది. లేఆఫ్స్‌కు గురైన ఉద్యోగులకు అవసరమైన సాయం చేస్తామని తెలిపింది. కాగా, అమెజాన్ సీఈఓగా ఆండీ జస్సీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి కంపెనీ పునరుద్ధరణ చర్యల్లో భాగంగా వరుసగా ఉద్యోగుల తొలగింపులను ప్రకటిస్తూనే ఉంది. సంస్థ వ్యయ తగ్గింపు చర్యల్లో భాగంగా 2022లో ఏకంగా 27,000 మంది ఉద్యోగులను తొలగించింది. అయితే, తాజా రౌండ్‌లో ఎంతమందిపై ప్రభావం ఉంటుందన్నది మాత్రం తెలియరాలేదు.

## మూడో సెషన్‌లో లాభాల్లో ముగిసిన మార్కెట్లు..

### మూడుశాతం పెరిగిన సిప్లా..!



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో సెషన్‌లో లాభాల్లో ముగిశాయి. గ్లోబల్ మార్కెట్‌లో మిశ్రమ సంకేతాలతో పాటు వడ్డీ రేట్లపై యూఎస్ రిజర్వ్ యథాతథంగా కొనసాగించిన నేపథ్యంలో మార్కెట్లు లాభాల్లో మొదలయ్యాయి. ఉదయం లాభాలతో మొదలైన మార్కెట్లు పొద్దంతా లాభాల్లోనే కొనసాగాయి. మూడో సెషన్‌లో సూచీలు స్వల్పంగా పతనం కాగా.. చివరి అరగంటలో మళ్లీ కోలుకొని లాభాల్లో ముగిశాయి. గురువారం ఉదయం సెన్సెక్స్ 76,598.84 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 76,401.13 పాయింట్ల కనిష్ఠానికి పడిపోయిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 76,962.88 పాయింట్లు వరకు చేరింది. చివరకు 226.85 పెరిగి.. 76,759.81 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ 86.40 పాయింట్లు పెరిగి 23,249.50 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,051 షేర్లు లాభాను నమోదు చేశాయి.మరో 1,734 షేర్లు నష్టపోగా.. 117 షేర్లు మారలేదు. నిఫ్టీలో భారత్ ఎలక్ట్రానిక్స్, హీరో మోటోకార్ప్, భారతీ ఎయిర్‌టెల్, సిప్లా, పవర్ గ్రిడ్ కార్ప్ లాభాలను ఆర్జించాయి. టాటా మోటార్స్, శ్రీరామ్ ఫైనాన్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, బజాజ్ ఫిన్‌సర్వ్, అదానీ పోర్ట్స్ నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. ఆటో, ఐటీ, మీడియా, కన్స్యూమర్ డ్యూరబుల్స్ 0.4-2 శాతం మధ్య పతనం కాగా.. చమురు, గ్యాస్, పవర్, ఫార్మా, పీఎస్‌యూ, ఎఫ్ఎంసీజీ, రియాల్టీ 0.5శాతం నుంచి ఒకశాతం వరకు మధ్య పెరిగాయి. ఎన్ఎస్ఈలో ఫార్మాస్యూటికల్ దిగ్గజం సిప్లా మూడుశాతం లాభపడగా.. పవర్ గ్రిడ్, మహీంద్రా అండ్ మహీంద్రా రెండూ 2.76 శాతం వృద్ధి చెందాయి. బజాజ్ ఫైనాన్స్ 2.67 శాతం లాభపడింది. చమురు దిగ్గజం ఓఎన్‌జీసీ 2.45శాతం పెరిగింది.

## ఫిబ్రవరి 16న చాంపియన్స్ ట్రోఫీ ప్రారంభోత్సవ వేడుకలు..!

### రోహిత్ లాహోర్‌కు వెళ్లేది అనుమానమే..?



పాకిస్థాన్ వేదికగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ జరుగనున్నది. ఫిబ్రవరి 19 నుంచి టోర్నీ జరుగనున్నది. అంతకు ముందు 16న లాహోర్‌లో చాంపియన్స్ ట్రోఫీ ప్రారంభోత్సవం జరుగనున్నది. అయితే, టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ప్రారంభోత్సవానికి హాజరవుతాడా? లేదా తెలియాల్సి ఉంది. సమాచారం మేరకు.. బీసీసీఐ రోహిత్‌ను లాహోర్‌కు పంపేందుకు అవకాశం లేదని తెలుస్తుంది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ప్రెస్ కాన్ఫరెన్స్, ఫొటోషూట్ కోసమైనా లాహోర్‌కు వస్తారా ? లేదా అన్న విషయంలో ఐసీసీ, పీసీబీ స్పష్టత ఇవ్వలేదు. ఈ విషయంలో బీసీసీఐ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో ఆసక్తికరంగా మారింది.

### ఏం చెప్పని ఐసీసీ

ఫిబ్రవరి 19న కరాచీలోని నేషనల్ స్టేడియంలో పాకిస్థాన్ న్యూజిలాండ్ మధ్య తొలి మ్యాచ్ ముందు షెడ్యూల్ చేసిన కార్యక్రమాల జాబితాకు చైర్మన్ మోహ్సిన్ నఖ్వీ ఆమోదం తెలిపినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఫిబ్రవరి 7న గడాఫీ స్టేడియాన్ని పీసీబీ పునః ప్రారంభించనున్నది. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి షాబాజ్ ఫరీఫ్‌ను, 11న కరాచీలో నేషనల్ స్టేడియం పునః ప్రారంభోత్సవానికి అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీని అతిథిగా ఆహ్వానించారు. ఫిబ్రవరి 16న లాహోర్‌లో జరిగే కెప్టెన్ల ప్రెస్ కాన్ఫరెన్స్, ఫొటోషూట్ కోసం పీసీబీ, ఐసీసీ షెడ్యూల్‌ను రూపొందించినట్లుగా సంబంధిత వర్గాలు తెలిపాయి. ప్రారంభోత్సవ కార్యక్రమం చారిత్రాత్మక లాహోర్ కోటలోని హుజురి బాగ్‌లో జరుగుతుంది. బోర్డుల అధికారులు, ప్రముఖులు, క్రీడా దిగ్గజాలు, ప్రభుత్వ అధికారులను ఆహ్వానించనున్నారు.

### టీమిండియా షెడ్యూల్ ఇలా..

ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో భారత్ తన మొదటి లీగ్ దశ మ్యాచ్ ఆడనుంది. ఫిబ్రవరి 23న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడుతుంది. ఆ తర్వాత టీమిండియా జట్టు వారం పాటు విరాం దొరుకుతుంది. మార్చి 2న న్యూజిలాండ్‌తో మ్యాచ్ ఆడుతుంది. భారత జట్టు చివరిసారిగా 2013లో ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని గెలిచింది. అప్పుడు మహేంద్ర సింగ్ ధోనీ జట్టుకు కెప్టెన్‌గా ఉన్నారు. 2002లో వర్షం కారణంగా ఫైనల్ రద్దయ్యింది. ఆ సమయంలో భారత్, శ్రీలంక జట్లను సంయుక్తంగా విజేతలుగా నిలిచాయి. భారత జట్టు మొత్తం నాలుగు సార్లు ఫైనల్‌కు చేరింది. 2000, 2017లో టీమిండియా చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు చేరింది.

## రంజీల్లో అలరించిన మయాంక్ అగర్వాల్..! నిరాశ పరిచిన కేఎల్ రాహుల్..!



భారత జట్టు స్టార్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ కేఎల్ రాహుల్ దేశవాళీ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. దాదాపు ఐదేళ్ల తర్వాత దేశవాళీ క్రికెట్ ఆడుతున్న రాహుల్ నిరాశ పరిచాడు. కర్ణాటక కెప్టెన్ మయాంక్ అగర్వాల్ మాత్రం అద్భుతమైన హాఫ్ సెంచరీతో అలరించాడు. కర్ణాటక %-% హర్యానా మధ్య గ్రూస్-సీ మ్యాచ్ బెంగళూరు వేదికగా బుధవారం మొదలైంది. ఈ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్ కర్ణాటక తరఫున బరిలోకి దిగాడు. అభిమానులు బ్యాట్‌తో అలరిస్తాడని ఆశించగా.. నిరాశపరిచాడు. నెంబర్ త్రీలో బ్యాటింగ్‌కు వచ్చిన రాహుల్ కేవలం 26 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. అన్షుల్ కాంబోజ్ బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. రాహుల్ ఆస్ట్రేలియా పర్యటనలోనూ కాస్త ఇబ్బందికరంగానే కనిపించాడు. స్టార్ ప్లేయర్ కర్నాటక తరఫున మార్చి 2020లో బెంగాల్‌తో తన చివరి మ్యాచ్ ఆడగా.. చాలా సంవత్సరాల తర్వాత రంజీ మ్యాచ్ ఆడుతుండగా.. బ్యాట్‌తో పరుగుల వరద పారిస్తాడని అభిమానులు ఆశించగా.. రాహుల్ బ్యాట్ మాత్రం మూగబోయింది. ఆస్ట్రేలియా పర్యటనలో రెండు ఇన్నింగ్స్‌లో రాహుల్ రాణించినా.. మిగతా అన్ని ఇన్నింగ్స్‌లో ఫెయిల్ అయ్యాడు. పెర్త్ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో 77 పరుగులు, గబ్బా టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో 84 పరుగులు మాత్రమే చేశాడు. మిగతా ఎనిమిది ఎన్నింగ్స్‌లో 115 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లో టీమిండియా 1-3 తేడాతో ఓటమి పాలైన విషయం తెలిసిందే. కేఎల్ రాహుల్ ఇంగ్లాండ్‌తో త్వరలో జరిగే మూడు వన్డేల సిరీస్‌తో పాటు ఆ తర్వాత జరిగే చాంపియన్స్ ట్రోఫీ ఆడనుండగా.. అప్పటి వరకు రాహుల్ ఫామ్‌లోకి వచ్చి బ్యాట్‌తో రాణించాలని కోరుకుంటున్నారు. ఇక హర్యానాతో జరిగిన మ్యాచ్‌లో కర్ణాటక కెప్టెన్ మయాంక్ అగర్వాల్ ఆకట్టుకున్నాడు. ఎనిమిది ఫోర్లు, మూడు సిక్సర్ల సహాయంతో 91 పరుగులు చేశాడు. తొలి రోజు ఆటముగిసే సరికి కర్ణాటక ఐదు వికెట్ల నష్టానికి 267 పరుగులు చేసింది. కృష్ణన్ శ్రీజిత్ 18, యశోవర్ధన్ పరంతప్ 27 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు.

# స్పోర్ట్స్

## 4 నెలల తర్వాత ఆడిన షమీ.. దక్కని వికెట్.. మెచ్చుకున్న సునీల్ గవాస్కర్



దాదాపు 14 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత స్టార్ బౌలర్ మహ్మద్ షమీ అంతర్జాతీయ టీ20 మ్యాచ్ ఆడాడు. ఇంగ్లండ్‌తో మూడో టీ20లో తుది జట్టులో చోటుదక్కించుకున్న షమీ మూడు ఓవర్లు బౌలింగ్ చేసి వికెట్లేమీ తీయలేకపోయాడు. మ్యాచ్‌లో వికెట్ దక్కకపోయినా షమీ లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్ ప్రశంసలు అందుకున్నాడు.ఎందుకంటే మహ్మద్ షమీ తన రెండో ఓవర్‌లో అద్భుతమైన ఔట్ స్వింగర్ విసిరాడు. ఆ బంతిని ఎదుర్కొన్న ఇంగ్లండ్ బ్యాటర్ జోస్ బట్లర్ ఒక్కసారిగా కంగుతిన్నాడు. ఆ సమయంలో కామెంట్రీ బాక్సులో ఉన్న సునీల్ గవాస్కర్.. షమీని ప్రశంసల్లో ముంచెత్తాడు. 'వారెవ్వా ఆ బంతి చూశారా.. ఎంత అద్భుతంగా పడిందో..' అంటూ కొనియాడారు. ఈ మ్యాచ్‌లో భారత్ 26 పరుగుల తేడాతో ఓడిపోయింది. అయినా ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇండియా 2-1 ఆధిక్యంలో కొనసాగుతున్నది. కాగా మహ్మద్ షమీ 2023 టీ20 వరల్డ్‌కప్ తర్వాత అంతర్జాతీయ టీ20 మ్యాచ్ ఆడటం ఇదే తొలిసారి. 2023 టీ20 వరల్డ్‌కప్ ఫైనల్‌లో గాయం కారణంగా షమీ ఆటకు దూరమయ్యాడు. ఆ తర్వాత సర్జరీ చేయించుకుని రెస్ట్ తీసుకున్నాడు. తర్వాత దేశవాళీ క్రికెట్ ఆడి తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకున్నాడు. దాంతో ఇంగ్లండ్ ఐదు మ్యాచ్‌ల సిరీస్‌కు షమీ జట్టులోకి వచ్చాడు. తొలి రెండు మ్యాచ్‌లలో తుది జట్టులో చోటు దక్కకపోయినా, మూడో మ్యాచ్‌లో అవకాశం వచ్చింది.